# పాపం

## రాపేటి రామకృష్ణారావు

పడమటి సంధ్యారాగ ఛాయ పరమపదించింది. నిశకన్య సంధ్య వెలుగుల్ని కబళించి నిశీధిని ఇంకా తీరని ఆకలితో చుక్కలను కూడా మేసెయ్యడం చేత మరింత చీకటిప్రాధ్వీతలిని అలముకుంది.

ఇది నా పాలిటి కాళరాత్రి. కాలం కాళ్ళుతెగిన తాబేలులాగ మెల్లగా పొట్టమీద ప్రాకుతున్నట్లుగా అసలు కదలడంలేదు. కాలం అందరికీ ఒక్కటే. కాని కొందరికి తాబేలులాగా అనిపిస్తుంది. మరికొందరికి లేడిలాగా కనిపిస్తుంది. అందరూ యవ్వనంలో కాలానికి కళ్ళెంవేసి పరిగెత్తించగలరు. యవ్వనం, డబ్బూ రెండూ కలిసి పొగరుబోతు గుర్రాలలాగ దాన్ని పరిగెత్తించగలవు. అవి రెండూ లేని వృద్ధాప్యంలో కాలానికి కాళ్ళు తెగిపోతాయేమో.

నిద్రపట్టడం ఎంత అదృష్టం. కొందరు పుణ్యాత్ములకి వింతత్వరగా తెల్లవారిపోతుంది. వాళ్ళ బ్రతుక్కూ కూడా ఎంతో హాయిగా తెల్లవారిపోతుంది.

ఒకప్పుడు నాకూ బాగానే నిద్రపట్టేది. కాని ఈ ఎనభైఏళ్ళ వయసులో రోజుకి రెండుగంటలు కునుకు కనిపించక నీళ్ళుతాగలేదు. మంచంకింద చేతికందేలాగే నీళ్ళగ్లాసుని పెట్టుకుంటాను. కాని చీకట్లో చెయ్యితగిలి మంచంక్రిందికి దొర్లిపోయింది. ఆ మసక వెలుగులో గ్లాసు కనిపించింది. మంచం మీద నుంచి చెయ్యి చాచి గ్లాసుని దొరకబుచ్చుకునేలోగానే లైటు ఆరిపోయింది. అంచనాగా తడిమి స్టీలుగ్లాసుని అందుకున్నాను. ఇంక పరవాలేదు.

నేనున్న కొట్టుగదిలో బల్బువుంది. రెండునెలల క్రితమే కాలిపోయింది. పెద్దబ్బాయికి చెప్పాను. చిన్నాడికి చెప్పాను. ఓ బల్బుకొని తెండిరా అని. వేయించలేదు. నా అవసరాలు వాళ్ళకి పట్టవు. ఇప్పుడు నా అవసరం వాళ్ళకేముంది గనక!

ఇద్దరు కొడుకుల్నీ దృష్టిలో పెట్టుకునే మాయిల్లు కట్టించాను. దానిమీద చేసిన అప్పులు నేను రిటైరయ్యేదాకా తీరలేదు. కాని ఆ ఇంట్లో నా కిప్పుడు స్థలంలేదు. సిమెంటు తదితరమైన చెత్తా చెదారం వెయ్యడానికి ఇంటివెనక భాగంలో కట్టించిన ఈ కొట్టుగదే నాకు గతైంది. నా భార్య పదేళ్ళక్రితమే పోయింది. ఆమె బ్రతికున్నంత కాలం నాకే యిబ్బందులు తెలియలేదు.

**నిశ్శబ్దం. ఎక్కడో దూరంగా కుక్కలు అరుస్తున్నాయి. వీధిలైటు వెలుగులో మా పెరట్లోని జామచెట్టు కింద క్రీనీడలు గాలికి కదులుతున్న కొమ్మలతో లయాన్వితంగా నాట్యం చేస్తున్నాయి. కొమ్మలు కదులుతూవుంటే భయం**

పట్టడం గగనమైపోయింది.

పెద్దబ్బాయి పడక గదిలోనుంచి అలికిడి వినిపిస్తుంది. లేవాడమేమో. నాకు చెవుడు బాగానే వచ్చిందంటున్నారు. అడిగిందే పదిమార్లు అడుగుతానని కోపం. నాతో మాట్లాడడమంటే కొడుకులకీ, కోడళ్ళకి, మనుమలకి, మనుమరాళ్ళకీ అందరికి చిరాకే. బ్రతికున్న మనిషిని మాట్లాడకుండా ఎలా! నాకు అవసరాలుండవా? అడగకుండా పెట్టే అమ్మలా మా కోడళ్ళు.

బాత్‌రూమ్‌లో లైట్ వెలిగింది. వెంటిలేటర్‌లోనుంచి నేనున్న కొట్టు గదిలోకి వెలుగుపడింది. దాహం వేస్తున్నా గ్లాసెక్కడుందో

ఇప్పుడు నా కథ చెప్పకుంటే సిగ్గు. నేను రాత్రిళ్ళ దగ్గుతున్నానట. ఉమ్ములవి ఎక్కడ బడితే అక్కడ వేసేస్తున్నానట. గురకలు పెడుతున్నానట. అందుకని నన్నిక్కడికి మార్చేశారు.

నా మనుమలతోటీ మనమరాళ్ళతోటీ సరదాగా కాలక్షేపం చెయ్యాలని నా కుండదా చెప్పండి అదేమిటో వాళ్ళకి నామాటలే నచ్చవు.

"కాస్త మీ హమరింగు తగ్గించండి" అంటాడు చిన్నబ్బాయి. 'అబ్బబ్బా! ఇదెక్కడిసోది. మాట్లాడవద్దంటే వినడండీ ఈ ముసలాయన' అంటుంది మా పెద్దకోడలు.

అయినో పెద్దసుత్తి మా ప్రాణంమీదికి- అంటుంది చిన్నకోడలు.

భయపడి నేను సాధారణంగా నోరువిప్పనే విప్పను. అయినా అప్పుడప్పుడు వుండబట్టలేక వాళ్ళమాటల్లో చొరబడితే పై విధంగా మాట్లాడుతారు.

అయినా రెండేళ్ళుగా ఈ కొట్టుగది? ఈ నులకమంచానికీ అంకితమైపోయానులెండి.

కోరికలే దుఃఖానికి మూలకారణం అని బుద్ధభగవానుడు చెప్పింది అక్షరాలా నిజం. సాయంత్రం వేళ హాలులో కూర్చుని టీవి చూద్దామని వుంటుంది. గదులన్నీ కలయ తిరగాలనే తపన. రుచైన వంటకాల వాసన తగలగానే తినాలనే ఆకాంక్ష. ఇవే నా దుఃఖానికి మూలకారణాలు. పళ్ళువచ్చిన దగ్గర్నుంచీ తింటూనే వున్నాను. సగం పళ్ళు వూడేపోయాయి. అయినా ఎందుకు నాకీ జిహ్వాచాపల్యం?

నా చేతి కర్ర గుమ్మానికి ఆనించివుంది. అయినా పట్టుకుని నా అంతట నేను నడవలేను. ఒళ్ళు విసురుతుంది. కాస్త రెక్కపట్టుకుని ఆసరా ఇస్తే నడవ గలను కాని నన్నెవరు నడిపిస్తారు?

గతాన్ని సింహావలోకనం చేసుకోవడమే నాకు ముఖ్యమైన కాలక్షేపం. జీవితంలోని ఎన్నో మధురానుభూతులు అప్పుడప్పుడు నన్ను సేదతీరుస్తాయి. కొన్ని విషాద సన్నివేశాలు నాకు కన్నీటిని తెప్పిస్తాయి.

నేను మహాపాపిని. నాకిలా కావలసిందే. నేను చేసింది ధర్మమే అనుకుని పాతికేళ్ళ క్రితం చేసిన నా పాపానికి పరిహారంగా ఈ శిక్ష అనుభవిస్తున్నానేమో! నా కథ పూర్తిగా విని మీరే నిర్ణయించండి.

* * *

సరిగ్గా పాతిక సంవత్సరాల క్రితం మానాన్నగారిని కూడా ఇదే కొట్టుగదిలో ఇలాగే పెట్టాను. నాకు మానాన్న మీద ప్రేమలేక కాదు. పెళ్ళాం పోరు పడలేక. పిల్లలబాధ భరించలేక ఓ మంచం వేసి ఈ గదిలోనే ఇదే చేతుల్తో పడుకోబెట్టాను.

నా కొడుకులు నన్ను ఇలా చేస్తారని అప్పుడనుకోలేదు. నన్ను ఈ గదిలోకి నెట్టిన రోజున నాకు బాధవెయ్యలేదు. నాలో నేను నవ్వుకున్నాను. నాకిలాగ కావలసిందే అనిపించింది. మానాన్నని బలవంతంగా ఇంటి వెనక్కి పంపిన నా భార్యకూడా ఏమీ సుఖపడలేదులెండి. మా కోడళ్ళు బాగానే ఏడిపించారు. అయినా అదృష్టవశాత్తురాలే. నాయీ అగచాట్లు చూడకుండా వెళ్ళిపోయింది.

మానాన్నకి చావు అంతతేలికగా రాలేదు. మంచానపడ్డాడు. మంచం మీదనే అన్నీచేశాడు.

బాగా తిండిపెడితే కడుపు చెడిపోతున్నదని తిండి ఎక్కువగా పెట్టేది కాదు నా భార్య.

నేనే దొంగతనంగా ఒకోమారు పళ్ళూ అవీ పెట్టేవాడిని. ఆబగా తినేసేవాడు నిజంగానే విరేచనాలు అవీ పట్టుకునేవి.


మంచంమీది గుడ్డలన్నీ పాడుచెయ్యడం, రొచ్చువాసన. దగ్గరికి వెళ్ళలేకపోయేవాళ్ళం.

**కథల పోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన కథ**

అలాంటప్పుడు మా అబ్బాయిలు లేపెయ్యండి నాన్నా! ఎందుకింకా బ్రతకడం ఇలాంటి ముసలివాళ్ళు బ్రతికి ఇంకా సాధించేదేవిటి? అని నాతో వాదానికి దిగేవారు.

“నోరుముయ్యండి వెధవల్లారా! రేపు నేను ముసలాడినైనా అలాగే చంపేస్తారా?” అని తిట్టేవాడిని.

వాళ్ళదాకా ఎందుకు మా నాన్నా చాలామార్లు-“ఒరే రాముడూ ఎందుకిలా బాధలు పడతావు. ఏవైనా మాత్రలు వేసెయ్యరాదట్రా? నేనింకా బ్రతికి



ఏంచెయ్యాలి. కీళ్ళనొప్పులు, ఒళ్ళంతాబాధ, నిద్రపట్టదు. నీకు పుణ్యం వుంటుంది. నన్ను చంపేసే మార్గం చూడరా!” అనేవాడు.

నా పేరు రామారావులెండి నన్ను చిన్నప్పట్నుంచీ ముద్దుగా “రాముడూ!” అని పిలిచేవాడు నాన్న.

నాకు దుఃఖం వచ్చేది.

నాకెంత బాధయినా సరే ఎన్ని ఇబ్బందులు వచ్చినా సరే మీ సేవచేస్తాను. నాన్నా అనుకునేవాడిని.

ఓ రోజు అర్ధరాత్రి దాటిపోయింది. ఎవరో తట్టిలేపినట్లు మెలకువవచ్చింది. ఉలిక్కిపడిలేచాను.

సన్నగా “రాముడూ! రాముడూ” అని పిలుస్తున్నాడు నాన్నా.

లేచాను. బయటి వైపు చూశాను.

నిశ్శబ్దం. ఎక్కడో దూరంగా కుక్కలు అరుస్తున్నాయి. వీధిలైటు వెలుగులో మా పెరట్లోని చామచెట్టు క్రింద క్రీనీడలు గాలికి కదులుతున్న కొమ్మలతో భయానకంగా నాట్యం చేస్తున్నాయి. కొమ్మలు కదులుతూ వుండే భయంకరంగా అనిపించింది. అలాంటి భయంకర వాతావరణంలో పక్క [illegible]ంలో నిద్రపట్టని నాన్నని తలుచుకుంటూ ఎంతో బాధనిపించింది.

లోపల నా భార్య, అబ్బాయిలు నిద్రపోతున్నా, వాళ్ళకి లక్ష రూపాయలిచ్చినా నిద్రపాడు చేసుకుని వచ్చే సమయం కాదది.

పెరట్లోని కూరగాయ మొక్కలు, దొండపందిరి దాటుకుని కొట్టుగదివేపు చూశాను. తలుపులు తెరిచేవున్నాయి. నాన్న కూర్చోలేడు. చెయ్యిపట్టుకుని లేపి కూర్చోబెట్టాలి. రాత్రివేళ ఒకటికి వెళ్ళినా మంచం నులకలోనుంచి కింది పాత ప్లాస్టిక్ బకెట్లో పడేలాగ ఏర్పాటుచేశాను. రెండురోజులకోమారు ఆ బకెట్ కడిగి మళ్ళీ ఫినాయిల్ పోసి పెట్టేసేవాడిని.

నిద్ర మత్తు పూర్తిగా వదలలేదు.

“ఏం నాన్నా!” దగ్గరగానే అన్నాను. భయపడ్డాను. అప్పటికి పరిస్థితుల్లో [illegible]. మంచం మీద [illegible] చేసేశాడు. [illegible]. [illegible] వుంది. బాగా కోపం వచ్చింది నాకు.

“మనుష్యుల్ని నిద్రపోనివ్వవు. కాస్త ముందే చెప్తే లేచి తీసుకువచ్చేవాడ్నిగా” అన్నాను.

“[illegible]. ఆపుకోలేకపోయాను” అన్నాడు. వాళ బాధ ముఖం మీద కనిపించింది. బయట నీళ్ళ తొట్టిలోనుంచి బకెట్ నీళ్ళు తెచ్చాను. సాయంపట్టి పంచెవిప్పి ఒళ్ళంతా శుభ్రం చేసి పొడి పంచెకట్టాను. మంచంమీది బట్టలు కూడా తీసేశాను. నాన్న ఏడుస్తున్నాడు. కన్నీరు ధారలాగా ప్రవహిస్తోంది.

“ఊరుకో. ఇంకా ఏడవడం కూడా ఎందుకు? నాపు

నీకైనారాదు. నాకైనారాదు'' అన్నానేగాని తరవాత చాలా బాధపడ్డాను.

చావు బ్రతుకులు ఎవరిచేతుల్లో వున్నాయి. కావాలనుకుని ఎవరు చనిపోగలరు. కుష్టువాళ్ళు, గుడ్డివాళ్ళు, కుంటివాళ్ళు ఏదిక్కూలేక అడుక్కునే వాళ్ళు బ్రతుకుతున్నారే. రాజాలాగ బ్రతికిన నాన్ననేనా అలాంటి మాట అని బాధపెట్టింది.

అవసరం తీరగానే మరిచిపోవడం ఏరుదాటగానే తెప్ప తగలెయ్యడం, ఇలాంటి వయోవృద్ధుల చావు కోరుకోవడం అన్నీ ఒకలాంటి నేరాలే! కళ్ళు తుడుచుకున్నాడు నాన్న.

''నన్ను చాలా బాధపెట్టేస్తున్నార్రా. అందుకే నాకు ఈ జీవితం నుంచి విముక్తి ప్రసాదించు. నీకేపాపమూ అంటదు'' అన్నాడు.

''సంతోషించాంగాని ఇంకపడుకో'' అనేసి నేను ఇంట్లోకి వెళ్ళిపోయాను. మంచంమీద వెల్లకిలా పడుకున్నాను నిద్రపట్టలేదు.

ఆలోచనలు అంతులేని ఆలోచనలు. ఏమిటీ జీవితం. ఆలోచించే మనిషికేనా ఈ బాధ్యతలు. కట్టుబాట్లు, నీతి, ధర్మం, న్యాయం ఇవి జంతుజాలానికి, పక్షులకీ వర్తించవా?

జంతువులకి వావివరుసలుండవు.

పక్షులు రెక్కలురాగానే ఎగిరిపోతాయి. జోడుకట్టిన తరవాత తండ్రిలేడు తల్లిలేదు. ఎవరికి వారే యమునాతీరే. మనిషికీ వాటికీ ఏమిటి తేడా!

మనిషి ఆలోచించగలడు. యుక్తాయుక్త విచక్షణా జ్ఞానం వుంది. అదేనా మనిషి చేసిన పాపం. మంచీ, చెడూ, పాపం, పుణ్యం, ధర్మం, అధర్మం అనే పరిధుల్లో నలిగిపోతున్నాడు మనిషి.

మనిషి జీవితం నిజంగా సమరం, సంఘర్షణ. కాని మళ్ళీ తిరిగి పొందలేని అపురూపమైన వరం.

మానాన్న చీమకికూడా హాని చెయ్యలేదు. ఒకరిని మోసం చెయ్యలేదు. చేతనైనంత సాయమే చేశాడు. మరి ఎందుకని ఈ నరకం అనుభవిస్తున్నాడు? సమాధానం లేని ప్రశ్న!

ఎప్పుడో ఎవరికో గుండెపోటు వచ్చిచనిపోతే నాన్న అన్నమాటలు నాకు బాగాగుర్తు.

''మహానుభావుడ్రా రావూడూ. అలాంటి చావు ఎంతోపుణ్యాత్ముడికిగాని రాదురా. ఎవరైనా అలాంటి చావునే కోరుకోవాలి'' అన్నాడు.

అప్పుడు నేను మానాన్నని బ్రతకనియ్యి దేవుడా. కాని తిరుగుతూ తిరుగుతూ చనిపోయేలాగ చూడు అని మనస్సులోనే వేయిదేవుళ్ళకి మొక్కుకున్నాను. హత్యలు చేసి ఉరికంబం ఎక్కినవాళ్ళు ఎన్నో పాపాలు చేసి ఏక్సిడెంటులో చనిపోయిన వాళ్ళు అందరూ పుణ్యాత్ములేనా? నాన్న పాపాత్ముడా! ఒప్పుకోను. ఆ రోజే నిర్ణయించుకున్నాను.

* * *

చేసిన పాపం చెపితే పోతుందంటారు. ఆ నాడు చేసిన నా పాపమే నా ఈ చివరిరోజుల్లో నాపాలిటి శాపంలాగ నన్నిలా ఏడిపిస్తున్నదేమో మీరే చెప్పాలి.

మా ఇంట్లో నా భార్య, నా పిల్లలు అందరికీ నాన్నంటే విసుగే.

''ఏం చేశాడు? బ్రతికినంత కాలం మాత్రం ఘనకార్యాలు సాధించాడా? భూములు సంపాదించాడా లక్షలు నిల్వచేశాడా? ఎందుకని ఇలా సేవలు చెయ్యాలి అనే ధోరణే వాళ్ళమాటల్లో కనిపించేది.

కాని చావు రాకపోవడంలో నాన్న తప్పేమిటి?

ఏమీ చెయ్యకపోయినా, సాధించకపోయినా నన్నైతే కనిపెంచి పెద్దచేశాడు గదా. నేను పుట్టకపోతే వీళ్ళందరూ ఎలాగ వచ్చేవారు. నిజమే ఇల్లు నేనే కట్టించాను. కాని నన్ను చదివించి పెద్ద చెయ్యకపోతే ఇవన్నీ వచ్చేవా. అదే అన్నాను చాలా సందర్భాలలో.




### అభయం

ధనవంతుణ్ణి పెళ్ళి చేసుకొందామనుకుంటున్న కుమార్తెతో తల్లి — ''నువ్వు తక్కువ డబ్బున్న వాడ్ని పెళ్ళి చేసుకొంటే సుఖంగా ఉంటావని నానమ్మకం!''

''డోన్ట్ వర్రీ మమ్మీ! అతడి డబ్బు ఖర్చవటానికి ఎంతకాలం కావాలి... నన్ను పెళ్ళిచేసుకొంటే—'' అభయమిచ్చింది తల్లికి.

—జోకర్ (హైదరాబాద్)

Elektro

వాషింగ్ మిషను

అత్యధిక శక్తి మరియు తక్కువ ఖర్చులో ఎక్కువ పనితనముల మేలి కలయిక, ఎలెక్ట్రో వాషింగ్ మెషీన్, మీ బట్టలకు అదనపు శుభ్రతనిస్తుంది.

బట్టలుతుకుటలో గల కష్టములకు, ఎలెక్ట్రో ఒక చక్కని సమాధానము.

★ భద్రతకు, మరియు సౌకర్యమునకు, ఐ.యస్.ఐ. వారి నిబంధనలను పాటిస్తుంది.
★ మరింత పరిశుభ్రత కొరకై రివర్సిబుల్ మోటారు కలదు.
★ జపాను వారి ఆటోమేటిక్ టైమర్.
★ స్టెయిన్‌లెస్ స్టీలు టాంకు కలది.
★ రెండేళ్ళ గ్యారంటీ – ఎట్టి నిబంధనలు లేకుండా.

ఈ పై ఆకర్షణల వల్ల ఎలెక్ట్రో వాషింగ్ మెషీన్

మీ ఆదాయంలో సరిగ్గా ఇమిడిపోయే చక్కని వరం.

SPADE ELEKTRO PVT. LTD.
261/3RT, Sanjeevareddynagar,
HYDERABAD - 500 038. Ph.No. 263649
Branch Office 48–7–65, SRINAGAR, VISHAKAPATNAM.
Universal Enterprises, Prakasham Road, Opp. SBI, Governorpet, VIJAYAWADA. Tel. 64648.
Available at all leading dealers

V.R. MATHUR/86



## మేనేజర్

"నువ్వేం పనిచేయగలవ్" ఉద్యోగం కోసం వచ్చిన అభ్యర్థిని అడిగాడు ఆఫీసర్.

"ఏం చెయ్యలేను సార్!' చెప్పాడు అభ్యర్థి అమాయకంగా—

"అయితే వెళ్ళిపో! ప్రస్తుతం మాదగ్గర మేనేజర్ పోస్టులు ఖాళీగా లేవు" చెప్పాడు ఆఫీసర్.

—జోకర్ (హైదరాబాద్)

"పీడా వదిలిపోయేది. అయినా మిమ్మల్ని కనమని మీరడిగారా? పెళ్ళి చేసుకున్నాడు. పెళ్ళాంతో కాపురం చేశాడు. మీరు పుట్టారు" అనేవారు తేలిగ్గా తీసిపారేస్తూ.

"అంటే ఏ త్యాగాలూ చెయ్యకుండానే పిల్లలు పెద్దవాళ్ళవుతారనేనా మీ ఉద్దేశ్యం" అని వాదిస్తే.

"కాస్త సరైన పదాలు వాడండి. అవి త్యాగాలు కావు. కన్నందుకు చెయ్యవలసిన బాధ్యతలు" అనేవాళ్ళు.

అప్పుడే నాకనిపించింది. నా చివరిరోజులు ఇలాగే తగలడతాయని.

అందుకే! అందుకనే ఆ పాపపు నిర్ణయం తీసుకున్నాను.

మానాన్న జీవితానికి విముక్తి ప్రసాదించి నా జీవితం కూడా అలాగే ముగించుకోవాలనుకున్నాను.

మా పెద్దబ్బాయి ఆనంద్‌కి శ్రీనివాసరావు అనే స్నేహితుడుండేవాడు. చిన్నప్పట్నుంచీ మావాడితో మా ఇంటికి వస్తూవుండేవాడు. డాక్టరు చదివాడు నేనంటే ఎంతో గౌరవం.

"అంకుల్! మీరెప్పుడూ నాక్లినిక్‌కి రారేం జనరల్ హెల్త్ అప్పుడప్పుడూ చూపించుకుంటూ వుండండి. మందుల కంపెనీలిచ్చే శాంపిల్ టానిక్స్ మీరువాడుకోవచ్చును" అనేవాడు.

"నన్నిలాగ ఆరోగ్యంగా వుండనియ్యవయ్యా" అనేసేవాడిని.

ఒకరోజు శ్రీనివాసరావు క్లినిక్‌కి వెళ్ళాను.

"రండి రామారావు అంకుల్. ఇన్నాళ్ళకి నా క్లినిక్‌కి వచ్చారు. ఏమిటి విశేషం" అనడిగాడు.

"ఏంలేదు బాబూ! నాకీ మధ్య సరిగ్గా నిద్రపట్టడంలేదు. కారణం తెలీదు. నిద్ర మాత్రలేవైనా రాసివ్వు. నిద్రపట్టక ఉదయానికల్లా చాలా అలసటగా వుంటోంది" అన్నాను.

"ఇన్‌సోమేనియా మీ వయస్సిప్పుడెంత అంకుల్?"

"యాభై అయిదేళ్ళు నిండాయనుకుంటాను"

"సరే అలా కూర్చోండి" అని నా బి.పి, స్టెతోస్కోప్‌లో పల్స్ మొదలైనవన్నీ చెకప్ చేశాడు.

"మీ ఆరోగ్యం బాగానే వుందండి. ఏదో విషయం గురించి ఆలోచించి మీ బుర్ర పాడుచేసుకుంటున్నారులా వుంది. అలాంటి సమస్యలేవైనా వుంటే చెప్పండి. పరవాలేదు ఆనంద్‌తో మాట్లాడతాను" అన్నాడు.

నిద్రపట్టకపోవడానికి ఎక్కువగా ఆలోచించడం కూడా ఓ కారణం అని వూహించినట్లుంది.

"లేదు లేదు. అలాంటి సమస్యలు నాకేముంటాయి. ఇద్దరు కొడుకులూ సంపాదిస్తున్నారు. మా వాడికి నేను వచ్చానని కూడా చెప్పవద్దు సుమా" అని ప్రత్యేకంగా అభ్యర్థించాను.

"అలాగేలెండి"

అతని దగ్గరున్న కొన్ని మాత్రలిచ్చాడు.

"రోజుకి ఒక్కమాత్ర మాత్రం వేసుకోండి. అదీ నిద్రరాని పరిస్థితుల్లో మాత్రమే. అలవాటు చేసుకోకండి" అని నిద్రమాత్రల అలవాటు ఎంత చెడ్డదో ఎలా ఆరోగ్యం మీద దెబ్బతీస్తుందో వివరించాడు.

ఆ మాత్రల్లో ఒక్కటి కూడా నేను వేసుకోలేదు. వారం వారం వెళ్ళి రెండేసి నాలుగేసి మాత్రలు తెచ్చి దాచి పెట్టాను. రెండునెలల్లో సరిపడా మాత్రలదాకా కూడాయి. ఇంక నేను అనుకున్నట్లు ఆ మాత్రలు నాన్న చేత తాగించాలి. ఎంత తెగించినా ధైర్యం చాలేది కాదు.

జన్మనిచ్చిన తండ్రిని హత్య చెయ్యడం ఎంత పాతకం. అలాంటి సందిగ్ధంలో మరో రెండునెలలు గడిచిపోయాయి.

ఒకరోజు తెగించాను. జేబులో నిద్రమాత్రల పొట్లం వేసుకున్నాను. సినిమాకి వెళ్ళొస్తానని ఇంట్లో చెప్పాను. మామూలుగా ఫ్లాస్కులో టీ పోసి ఇచ్చింది మా ఆవిడ. నిజంగానే సినిమా చూశాను.

హంతకుడు నాలో ప్రవేశించాడు. నాకింక సినిమా ఏమి అర్థమౌతుంది.

సినిమా ఎలా మొదలైందో దాన్లో కథ ఏమిటో ఎలా ముగిసిందో కూడా అర్థంకాలేదు. ఇంటర్వెల్‌లో ఫ్లాస్కులో టీ తాగాను. ఇంటి ముఖం పట్టాను.

త్రోవలో నాకు తెలిసిన హోటలు తగిలింది. అక్కడ టీ ఎంతో బాగుంటుంది. వాళ్ళు పాలు కూడా అమ్ముతారు. ఫ్లాస్కులో రెండుకప్పుల పాలుపోయించుకున్నాను.

రోడ్డుమీద నడుస్తున్నాను. కార్లు, స్కూటర్లు నన్ను దాటిపోతున్నాయి. కళ్ళు జిగేల్‌మనేలాగ ఎదురుగా వచ్చేకార్ల హెడ్‌లైట్లు నా ముఖం మీద పడుతున్నాయి.

నేను చెయ్యబోతున్నది పాపమా.

"నేను శారీరకమైన బాధలు భరించలేదు. నన్ను చంపేసి పుణ్యం కట్టుకోరా రాముడూ అంటున్నాడు నాన్న"

"మనిషిని చంపడం పుణ్యమెలాగ అవుతుంది. అది హత్య"

"ఎందుకింకా ఈ ముసలాడు. లేపెయ్యండి. అంటున్నారు" మా అబ్బాయిలు.

రోడ్డు ప్రక్కన కుదురు తగిలింది. ఆ కుదురుమీద కూర్చున్నాను. జేబులోనుంచి నిద్రమాత్రల పొట్లం తీశాను.

ఫ్లాస్కు తెరిచి పైమూతలో వేడిగా వున్న పాలుపోశాను. సగం మాత్రలు అందులోవేసి కరిగిపోయేదాకా కలిపాను. మిగతా సగం మాత్రలు పొట్లం కట్టి మళ్ళీ జేబులో వేసుకున్నాను.

"ఈ సగం మాత్రలూ నాకు నాన్నా నీలాగే నేనూ పాలలో కలుపుకుని చనిపోతాను. నాకెప్పుడు జీవితం మీద విరక్తి కలుగుతుందో అప్పుడు ఇవి కలుపుకుని తాగి నిన్ను ఆపైలోకాలలో కలుసుకుంటాను. నన్ను క్షమించు. దుర్మార్గుడైన ఈ కొడుకుని మన్నించు అని మనసులోనే వేడుకున్నాను. నడిచి ఇల్లు చేరుకునేసరికి పదకొండు గంటలు దాటిపోయింది.

ఇంట్లో అలికిడిలేదు. అందరూ నిద్రపోయారు.


మెల్లగా గేటుతెరుచుకుని వెనకనున్న కొట్టుగదిని దొంగలాగా చేరుకున్నాను.

నాన్న మేలుకువగానే వున్నాడు. నేను మానాన్నని నా కొడుకుల్లాగా చీకటిలో మగ్గనివ్వలేదు. గదిలో లైటు వెలుగుతోంది. అంటే నాన్న ఇంకా నిద్రపోలేదని అర్థం చేసుకున్నాను. ఎంత రాత్రయినా నేను ఇంటికి వచ్చి ఇంకలైటు ఆర్పినిద్రపో నాన్నా అనేదాకా నిద్రపోడు. అలికిడికి మంచం మీదినుంచి తలతిప్పి చూశాడు.

"రావుడూ" అన్నాడు మెల్లగా. ఏవైనా పళ్ళూ, మెత్తని పదార్థాలు లాంటివి నిశ్శబ్దంగా తినమని ఇవ్వడం మామూలే. కడుపులో అంతులేని దుఃఖం.

నమ్మిన మనిషిని చంపడం ఎంతతేలిక ఇంటి దొంగని

కోపం



ఈశ్వరుడైనా పట్టలేదు. నన్ను క్షమించు నాన్నా! ఇన్నాళ్ళకు నీకోరిక తీరుస్తున్నాను. నిశ్చింతగా నిద్రపోండ. దీర్ఘ నిద్రపోండి. ఈ నికృష్ట జీవితంనుంచి విముక్తి పొందండి అని మనసులోనే అనుకున్నాను.

ఫ్లాస్కులో పాలు కప్పులో పోసి నాన్నకి అందిస్తూ వుంటే గుండెల్లో తేళ్ళు కరుస్తున్నంత బాధ.

"పాలు తెచ్చావా నాకెందుకురా ఈ వయసులో కష్టపడేవాడిని నువ్వుతాగాలి" అన్నాడు. ఎన్నాళ్ళయిందో నాన్న పాలు తాగి.

"లేదు నీరసంగా వున్నావు తాగు" అని పాలు తాగించాను. ఓ బుక్కెడు తాగి "ఎవిట్రా కాస్త వెగటుగా ఏదో చేదుగా వున్నాయి" అన్నాడు.

"ఏం లేదు తాగు. నీకు రుచిసరిగ్గా తెలియడంలేదు" అని మొత్తం పాలు తాగించేశాను.

బాగా పడుకోబెట్టి దుప్పటికప్పాను. దొంగలాగా మళ్ళీ ఇంటిముందుకి వెళ్ళి వరండా తలుపుతట్టాను.

నా భార్య తలుపు తెరిచింది.

"బాగా ఆలస్యమైంది. రండి భోజనం చేద్దురుగాని" అంది నిద్రమత్తులో.

"నువ్వు వెళ్ళిపడుకో నాకు ఆకలికిగాలేదు" అన్నాను. అంతేచాలు అన్నట్లుగా నిద్రమత్తులో మళ్ళీ వెళ్ళి మంచం మీద వాలిపోయింది. బాత్‌రూమ్‌కి వెళ్ళి ఫ్లాస్కు శుభ్రంగా కడిగేశాను. మంచినీళ్ళు మాత్రం రెండుగ్లాసులు తాగిపడుకున్నాను. చెపితే ఒట్టు నాకు నిద్రరాలేదు. నాన్న ఏవైనా శబ్దాలు చేస్తాడేమోనని బాత్‌రూమ్ కిటికీలోనుంచి చూశాను. అదే భంగిమలో నిద్రపోయాడు నాన్న. ఆ నిద్రలోనే . సుఖంగా చనిపోతాడు. దుర్భరమైన వృద్ధాప్యం నుంచి ఈ జీవన సమరం నుంచి ఈ పరుగు పందాలనుంచి నిష్కృతి దొరుకుతుంది. తెల్లవారింది.

నాన్న జీవితం కూడా తెల్లవారింది. ఏమీ ఎరగని వాడిలా "మానాన్నకి టీ ఇచ్చావా?" అనడిగాను నా భార్యని.

నా భార్య "మీ నాన్నేం కాస్త టీ ఆలస్యమైతే చచ్చిపోడులెండి. ఫీ రుతాగితయారవండి" ముందు అని కరిచినంత పనిచేసింది.

మరోపావుగంట తరవాత నేను బాత్‌రూమ్‌లో స్నానం చేసుకుంటున్నాను.

"ఏవండీ! ఏవండోయ్. ఒక్కమారు టవల్ చుట్టుకుని బయటికిరండి" అనే నా భార్య కేకలు వినిపించా యి. కంగారు భయం కనిపించింది ఆమె గొంతులో.

టవల్ చుట్టుకుని బయటికి వచ్చాను.

"మీ నాన్నగారు ఎంత పిలిచినా పలకడంలేదు. మీరువెళ్ళి చూడండి. నాకేదో భయంగా వుంది. చీమ చిటుక్కుమంటే పలికేవారు" అంది కంగారుగా.

నేను కొట్టుగది దగ్గరికి వెళ్ళాను. నాన్నకి ఉఛ్వాసనిశ్వాసాలు లేవు. పల్స్‌లేదు.

'శాంతా! ఇలారా' నా గొంతులో కంగారు.

"నాన్నపోయాడు" అన్నాను. చిత్రంగా నా కళ్ళు చెమర్చాయి. తరువాత నేను చేసిన పని సినిమాలాగా మదిలో మెదిలింది. కన్నీళ్ళు వరదలయ్యాయి.

మా అబ్బాయిలు కోడళ్ళు గుమిగూడారు. చకచకా అంత్యక్రియలకి ఏర్పాట్లు జరిగిపోయాయి.

సాయంత్రం అయిదుగంటలకి ఖననం పూర్తయింది. మా ఆవిడకి మానాన్న మంచితనం అప్పుడు తెలిసింది. ఎంత చీదరించుకున్నా పల్లెత్తుమాట అనేవారు కారు అని ఎంతో మెచ్చుకుంది. మా అబ్బాయిలూ కోడళ్ళూ అలాంటి ధోరణే ప్రదర్శించారు. వాళ్ళలాగ మాట్లాడుతూవుంటే, నాకు వళ్ళు మండిపోయింది.

బ్రతికి వున్నప్పుడు సూటిపోటి మాటలతో వేధించారు "చచ్చిన వాడికళ్ళు చారెడేసి" అన్న సామెతని రుజువుచేశారు.

మనుషులకీ రాబందులకీ నాకు పెద్దతేడా కనిపించలేదు. రాబందులు చచ్చిన తరువాత పీక్కుతింటాయి. మనుషులు బ్రతికివున్నప్పుడు పీక్కుతిని చచ్చిన శవానికి చలిపందిళ్ళువేస్తారు.

ఆ మనోవ్యాధి నన్ను కృంగదీసింది. అన్నట్లు చెప్పడం మరిచిపోయాను. ఆ మిగిలిన సగం స్లీపింగ్ టేబ్లెట్లూ నేను ప్రత్యేకంగా చేయించిన స్టీలు అలమరాకున్న దొంగ అరలో పొట్లంతో పాటు దాచాను. మా ఆవిడ నగలు కూడా అందులోనే దాచేవాళ్ళం. కాకపోతే నగలకి మరో నగిషీలు చెక్కవున్న క్రపెట్టె వుండేది. ఎప్పుడేనా తడిమి ఆ పొట్లం చూసుకునేవాడిని.



## తప్పలేదు

"సీసా మొత్తం ఒకేసారి తాగేసానంటావ్?" తాగి తన లారీని బస్సుకు గుద్దిన డ్రైవర్‌ను అడిగాడు లాయర్.

"తప్పలేదు సార్!" బదులిచ్చాడు ముద్దాయి.

"ఎందుకని?" లాయర్ ఆసక్తిగా అడిగాడు.

"ఆసీసా మూత ఎక్కడో కన్పించకుండా పోయింది!" తడుముకోకుండా అన్నాడా తాగుబోతు డ్రైవర్.

—జోకర్ (హైదరాబాద్)

నేనొక పెద్దపొరపాటు చేశాను. ఆ పొరపాటే నాయీ కష్టాలకి కారణం అయింది. నన్ను ఈ కొట్టు గదిలోకినెట్టే ప్రయత్నాలు జరుగుతున్నప్పుడే ఆ పొట్లం అలమరా నుంచి తెచ్చుకోవలసింది. నాన్నకిచ్చిన నా మనసులోని మాట ప్రకారం ఆ మాత్రలు మింగిచచ్చిపోతే నాపాపానికి పరిష్కారం దొరికేది.

ఆ మాత్రల పొట్లం బీరువాలోవుందని నిద్రపట్టడంలేదని తెచ్చిపెట్టమని అందరినీ బ్రతిమాలాను. ఎవ్వరూ తెచ్చిఇవ్వలేదు. అలాంటి మాత్రలేవీ అందులోలేవు అనేశారు. కనీసం నిద్రమాత్రలైనా తెచ్చిపెట్టమని నిద్రపట్టడం లేదని బ్రతిమాలాను.

నాకు నిద్రపట్టకపోతే వాళ్ళకేం. తెచ్చిపెట్టలేదు.

ఇప్పుడు నేనిలాగ ఈ చీకటిగదికి అంకితమైపోయాను. నన్ను ఇంట్లో అందరూ అసహ్యించుకుంటున్నారు. కనీసం చంపెయ్యవచ్చును గదా! అదీ చెయ్యరు.

మనుషులు ఎవ్వర్ని ఒక్కసారి చంపరు. మెల్లమెల్లగా మాడ్చి మాడ్చి ఏడిపించి ఏడిపించి గదా చంపు తారు.

వాళ్ళదృష్టిలో ఒక్కసారి చంపడమే పాపం. మెల్లమెల్లగా బాధ పెట్టి చంపడం పుణ్యం.

ఇప్పుడు మీరే చెప్పండి! నేను ఆనాడు చేసింది పాపమా? పుణ్యమా? నేను చేసింది పుణ్యమే అయితే నాకెందుకీగతి పట్టింది? ఆలోచించండి.

దయచేసి మీరు నాకో సాయం చేసి పెట్టండి. మీలో ఏ కొందరికైనా మా అబ్బాయిలని తెలిసే వుంటుంది. వాళ్ళనీ మాకోడళ్ళనీ ఒప్పించి ఏదో పద్ధతిలో నన్ను లేపెయ్యమని చెప్పండి.

వాళ్ళు తప్పు పట్టరు. పట్టలేరు. వాళ్ళు మానాన్నని లేపెయ్యమని చెప్పిన పెద్ద మనుషులని మీకు ముందే చెప్పాను. మీరీ పుణ్యం కట్టుకోండి. *

## అమ్మాయి

